# IPR DT MOHANA KRISHNA (2021 - 2022)

## ఆధునిక సమాజ అభివృద్ధిలో మేధో సంపత్తి కీలకం

- పెండేకంటి న్యాయ కళాశాల ఆచార్యులు

**డాక్టర్.డి.టి.మోహన కృష్ణ**



**నవతెలంగాణ-ధూల్‌పేట్**

'భూమిపై ఉన్న ఇతర జీవాల కంటే భిన్నంగా మనిషి తన సృజనాత్మకతను, ఆలోచనను ఉపయోగించి మానవాళికి అవసరమైన వైజ్ఞానిక ఆవిష్కరణలనెన్నింటినో కనుగొన్నాడు. మనిషి సృజనాత్మకతతో తన సౌకర్యంకోసం, సౌలభ్యంకోసం వివిధ ఉత్పత్తులను తయారు చేశాడు. పూర్వ, మధ్యయుగాలలో ఇలాంటి ఆవిష్కరణలు ప్రజల ఉమ్మడి ఆస్తిగా ఉండేవి. ఎవరైనా ఎలాంటి పరిమితులు, మినహాయింపులు, చెల్లింపులు లేకుండా వీటిని ఉపయోగించేవారు. కాలక్రమేణా, ఈ ఆవిష్కరణలకు ప్రాముఖ్యత, విలువ పెరిగి, ఆధునిక సమాజ అభివృద్ధిలో మేధో సంపత్తి కీలకమైందిగా మారింది. ఈ విషయమై భారత ప్రభుత్వం కూడా క్రియేటివ్ ఇండియాబీ ఇన్నోవేటివ్ ఇండియా నినాదం మేధో సంపత్తి హక్కులపై అవగాహన కల్పిస్తున్నది.' ఈ నేపథ్యంలో ప్రభుత్వ సిటీ కళాశాల ఐక్యూయేసి విభాగం మేధోసంపత్తి హక్కులపై కళాశాల అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాలభాస్కర్ అధ్యక్షోపన్యాసంలో అధ్యాపకులు తమ బోధనకు, పరిశోధనకు సంబంధించి ఈ విషయంపై అవగాహన అవసరాన్ని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న పెండేకంటి న్యాయ కళాశాల ఆచార్యులు డాక్టర్.డి.టి.మోహన కృష్ణ మేధో సంపత్తి హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఆధునిక సమాజ అభివృద్ధిలో మేధో సంపత్తి కీలకం అన్నారు. పేటెంట్లు, సాంకేతిక ఆవిష్కరణకు పేటెంట్, పేటెంట్ రక్షణ ప్రక్రియ, ట్రేడ్‌మార్క్, కాపీరైట్‌లు, బ్రాండ్‌లు, లోగోల కోసం ఎలా రక్షించబడతాయి అనే అంశాలను వివరించారు. హక్కుల బదిలీ తదితర అంశాలపై అధ్యాపకులు, పరిశోధకులు, ఆవిష్కర్తలకు ఉండే హక్కులు, అవకాశాల ను తెలిపారు. కళాశాల అధ్యాపకురాలు డా.జె.నీరజ సమన్వయకర్తగా సాగిన ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# సమాజ అభివృద్ధిలో మేధో సంపత్తి కీలకం

## సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్

చార్మినార్, జూన్ 28: భూమిపై ఉన్న ఇతర జీవాల కంటే భిన్నంగా మనిషి తన సృజనాత్మకతను, ఆలోచనా సరళిని వినియోగించి మానవాళికి అవసరమైన వైజ్ఞానిక ఆవిష్కరణలను ఎన్నింటినో రూపొందించారని సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్ తెలిపారు. మంగళవారం సిటీ కళాశాలలో 'ఇండియా ఇన్నోవేషన్, ఇండియా నినాదం, మేధో సంపత్తి హక్కు'లపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ మాట్లాడుతూ మనిషి సృజనాత్మకతతో తన సౌకర్యార్థం, సౌలభ్యం కోసం వివిధ ఉత్పత్తులను తయారు చేసి వినియోగించారని తెలిపారు. పూర్వ, మధ్య యుగాలలో ఇలాంటి ఆవిష్కరణలను ప్రజలు ఉమ్మడి ఆస్తిగా ఉండేవని తెలిపారు. నాటి ప్రజలు ఎలాంటి పరిమితులు లేకుండా ఆయా వస్తువులను వినియోగించేవారని గుర్తు చేశారు. కాల క్రమేణ ఈ ఆవిష్కరణలకు ప్రాముఖ్యత, విలువ ఏర్పడిందన్నారు. సమాజ అభివృద్ధిలో మేధో సంపత్తి కీలకమైనదిగా మారడంతో వాటికి శాశ్వత హక్కులు కలిగి ఉండటం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి ప్రతి అంశానికి మేధో హక్కులు పొందడం కీలకంగా మారిందన్నారు. పెండేకంటి న్యాయ కళాశాల ఆచార్యులు డాక్టర్ డీటీ మోహన కృష్ణ మేధో సంపత్తి హక్కుల గూర్చి న్యాయ పరమైన సందేహాలను నివృత్తి చేశారు. సమన్వయ కర్త డాక్టర్ జెవాజీ నీరజ తదితరులు పాల్గొన్నారు.



మేధో సంపత్తిపై ప్రసంగిస్తున్న ఆచార్య మోహన కృష్ణ